



www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

**గతానికి బిన్నంగా యధాతథంగా రెపోరేటు**

**జిఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు**

**ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి**

**ముంబయి, అక్టోబర్1 :** ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యధాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు


➢ మిగతా 2వ పేజిలో..



THURSDAY 02ND OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 184 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 02 ఆక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 184 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

- 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం
- ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు

**న్యూఢిల్లీ, అక్టోబర్1:** (అక్షరం న్యూస్) ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిపల్లె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్రంలో. .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు


➢ మిగతా 2వ పేజిలో..


# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- 2028లో అధికారంలోకి వస్తాం
- బిసిరిజర్వేషన్లపై చిత్తశుద్దిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు




**కరీంనగర్, అక్టోబర్1:**(అక్షరం న్యూస్) కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు


➢ మిగతా 2వ పేజిలో..


# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

**3శాతం డిఎ పెంపునకు కేబినేట్ ఆమోదం**



**న్యూఢిల్లీ, అక్టోబర్1 :**(అక్షరం న్యూస్) ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ


➢ మిగతా 2వ పేజిలో..


# సికింద్రాబాద్‌లో స్టీల్ బ్రిడ్జి

- దేశంలోనే అతిపెద్ద ఉక్కు వంతెన నిర్మాణం
- సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట మార్గంలో 11.65 కిలోమీటర్ల పొడవుతో నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 సికింద్రాబాద్‌లో దేశం లోనే అతిపెద్ద ఉక్కు వంతెన ఏర్పాటు కానుంది. రాజీవ్ రహదారిపై సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట మార్గంలో ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్‌లో 11.65 కిలోమీటర్ల మేర ఈ వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. మన్నికైన, పటిష్టమైన నిర్మాణం, తక్కువ సమయంలో ప్రాజెక్టు పూర్తవడం లాంటి ఎన్నో లాభాలు కలిగిన ఈ స్టీల్ బ్రిడ్జి ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నిర్మాణానికి హెచ్‌ఎండీఏ టెండర్లను ఆహ్వానించింది. నగరవాసులతోపాటు ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే 18.170 కిలోమీటర్ల ఎలివేటెడ్ ప్రాజెక్టుకు రూ.2,232 కోట్ల వరకు వ్యయం అవుతుందని హెచ్‌ఎండీఏ అంచనా వేస్తోంది. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో టెండర్లను ఆహ్వానించడంతో హెచ్‌ఎండీఏ నిర్ణయించిన వ్యయానికి ఏ స్థాయిలో అధికంగా టెండర్ కోట్ చేస్తారోననే ఆసక్తి నెలకొంది. హైదరాబాద్-కరీంనగర్ మార్గంలోని రాజీవ్ రహదారిపై సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ నుంచి శామీర్‌పేట వరకు వెస్ట్ మారేడుపల్లి, కారా?నా, తిరుమలగిరి, బొల్లారం, అల్వాల్, హకీంపేట, తూంకుంట మీదుగా 18.170 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం విషయం తెలిసిందే.

# నేషన్ ఫస్ట్.. ఆర్‌ఎస్‌ఎస్ నినాదం




- దేశ సేవలో ఎప్పుడూ ముందే
- ఆర్‌ఎస్‌ఎస్ ఒక సంస్థ కాదు..ఒక నిర్మాణాత్మక శక్తి
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబర్1:**(అక్షరం న్యూస్) భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్‌ఎస్‌ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్‌ఎస్‌ఎస్ అని వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్‌ఎస్‌ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్‌ఎస్‌ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్‌ఎస్‌ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల


➢ మిగతా 2వ పేజిలో..


# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

- సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం
- తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట
- ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా
- నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్1 రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం


➢ మిగతా 2వ పేజిలో..



## విజయదశమి, దసరా శుభాకాంక్షలు

పాఠకులకు,
శ్రేయోభిలాషులకు,
రిపోర్టర్లకు,
ప్రకటనకర్తలకు
విజయదశమి,
దసరా
శుభాకాంక్షలు

దసరా పండుగ సందర్భంగా
మా కార్యాలయానికి
సెలవు...

కావున శుక్రవారం
సంచిక వెలువడదు..
శనివారం పునర్దర్శనం



## దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి గంట రాములు



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పలు.దుర్గామాత మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించిన మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ఓదెల మండల కేంద్రంలోని దుర్గామాత కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు దుర్గామాత ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ జెడ్పిటిసి గంట రాములు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గంట రాములు యాదవ్ కు శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువులకు అంత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటి. విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. దక్షిణాయానంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాధాన్యత ఉంది. అని అన్నారు అదేవిధంగా మండల ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెరక సంఘం అధ్యక్షుడు కానిగంటి శంకరయ్య డాక్టర్ కనకిరెడ్డి సతీష్ వడ కుంటి నరేష్ బోడ కుంటి రామచంద్రం అల్లం సతీష్ బుద్ధి పోశెట్టి బొంగోని మొండయ్య ఎంబాడి మల్లేష్ తోపాటు నాయకులు,కార్యకర్త లు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణవద కార్యక్రమం



మహబూబాబాద్ /కేసముద్రం అక్టోబర్ 1/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పూలే సెంటర్ నందు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణ వద ఘనంగా నిర్వహించడం జరుగుత ఉంది. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్, కేసముద్రం స్టేషన్, అమీనాపురం, ధనసరి, సబ్ స్టేషన్ తండ , మండలంలోని అన్ని గ్రామంలో ఉన్న ప్రజలందరూ పార్టీలకు అతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దసరా ఉత్సవ కమిటీ కోరుతున్నాం. ఈ ఉత్సవ ఏర్పాట్లలో పాల్గొన్న నాయకులు మేకల వీరన్న యాదవ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్, నీలం దుర్గేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, రావుల శ్రీనాథ్ రెడ్డి మాజీ జడ్పిటిసి, బట్టు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ , ఎన్నా మూల ప్రభాకర్ మాజీ సర్పంచ్,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్, కముటం శ్రీనివాస్, బిజెపి నాయకులు బో నగిరి ఉపేందర్,, గాంధీ వెంకట్ రెడ్డి, చిట్ల సంపత్, కత్తెరసాల శ్రీనివాస్, కీర్తి సురేందర్, అజ్మీరా రమేష్, మాసాడి శ్రీనివాస్, వల్లందాస్ రవి, సంకె పెల్లి శ్రీనివాస్ రెడ్డి, భానోత్ బాలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**



శేరిలింగంపల్లి అక్టోబర్ 1 అక్షరం ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ విశిష్టత, సద్దుల బతుకమ్మ అన్నింటి కంటే చాలా విభిన్నంగా ఉంటుంది. ఎనిమిది రోజులతో పోలిస్తే తొమ్మిదో రోజు పేర్చే బతుకమ్మ చాలా పెద్దదిగా ఉంటుంది. ఇదే రోజు దుర్గాష్టమి పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది అష్టమి, నవమి ఒకే రోజు వచ్చాయి. సద్దుల బతుకమ్మ రోజు ఎన్ని రకాల పూలు దొరికితే అన్ని రకాల పూలు అమర్చుకుంటూ ఎత్తైన బతుకమ్మ తయారు చేస్తారు. అలాగే పెద్ద బతుకమ్మతో పాటు చిన్న బతుకమ్మ కూడా పెట్టుకుంటారు. పసుపుతో గౌరీ దేవిని చేసి పూజిస్తారు. అమ్మవారిని పూజించిన తర్వాత పసుపు తీసుకుని మహిళలు ఒకరికొకరు రాసుకుంటారు. తొమ్మిదో రోజు సాగే సద్దుల బతుకమ్మ చూసేందుకు ఊరు వాడ అంతా ఒక చోటుకు చేరతారు. మహిళలు అందరూ ఉదయాన్నే నిద్రలేచి ఇల్లంతా శుభ్రం చేసుకుని ప్రకృతిలో దొరికే పూలు అన్నింటినీ తెచ్చుకుంటారు. తాంబూలం పళ్ళెం తీసుకుని అందులో అన్ని రంగుల పూలను వరుసలుగా పేర్చుకుంటూ ఉంటారు. కొందరు వలయాకారంలో పెడితే మరికొందరు గోపురం, స్తూపం ఆకారంలో అమర్చుకుంటారు. గునుగు పూలకు రంగులు అద్ది వాటిని ఉపయోగిస్తారు. ఐదు రకాల నైవేద్యాలు ఒక్కొక్క వరుస పూలు పెట్టుకుంటూ మధ్యలో ఆకులు వేస్తూ బతుకమ్మను తయారు చేస్తారు. తర్వాత దాన్ని పూజ గదిలో పెట్టి ధూప, దీపాలతో పూజ చేస్తారు. సద్దుల బతుకమ్మ రోజు ఐదు రకాల నైవేద్యాలు పెడతారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, నిమ్మకాయ అన్నం నైవేద్యంగా అమ్మవారికి సమర్పిస్తారు. నేతాజీ నగర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు వేడుకలలో పాల్గొన్న బతుకమ్మలు పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ పండుగలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సౌజన్య, రాము కుటుంబ సభ్యుల బతుకమ్మ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సత్తెమ్మ, జయా రెడ్డి, స్టెమ్మలాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, పుష్పా రెడ్డి, కానీ ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, రవి నాయక్, అంజిరెడ్డి, తెలుగు సుభాష్ ముదిరాజ్, నగేష్ యాదవ్, యువజన నాయకులు డీజే భవన్, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్, సాయి చంద్ పైల్వాన్, అశోక్, కుమార్ మహిళా సోదరిమణులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు.



# నేషన్ ఫస్ట్.. ఆర్ఎస్ఎస్ నినాదం

**మొదటిపేజీ తరువాయి...** పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

**విశాఖపట్టణం,అక్టోబర్1 :**
ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశ ముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశ ముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# స్థానిక ఎన్నికల్లోసత్తా చాటుతాం

**మొదటిపేజీ తరువాయి...** చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

**మొదటిపేజీ తరువాయి...** అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి...** జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, .వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

**మొదటిపేజీ తరువాయి..** ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

## గోదావరికి మరోమారు వరదపోటు

**రాజమహేంద్రవరం, అక్టోబర్1 :** గోదావరికి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. అఖండ గోదావరి తీరం వరద గుప్పిట్లో ఉంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 13.6 అడుగులకు చేరింది. దీంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. 12.61లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మహారాష్ట్ర, తెలంగాణతో పాటు దండకారణ్యం, పరిసర ప్రాంతాల్లోని ఉప నదులన్నీ ఉప్పొంగి ప్రవహించడంతో ఆ వరదనీరు గోదావరిలోకి చేరుతోంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని లంకగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

## ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

**గతానికి బిన్నంగా యధాతథంగా రెపోరేటు**

**జిఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు**

**ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి**



**ముంబయి, అక్టోబర్1 :** ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యథాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరుసగా రెండోసారి రెపోరేట్‌ను 5.5 శాతం వద్దే కొనసాగించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. కాగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని తెలిపింది. దాంతో కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని పేర్కొన్న సంగతి తెలిసిందే. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది.

ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ, ఇతర సంస్కరణలు దేశ ఆర్థికవృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్బీఐ సవరించిందన్నారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుంకాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందన్నారు. దేశంలోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవసరమన్నారు. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన రేటును ఏర్పాటు చేయాలని సూచించింది..అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యంలో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది.

# దసరా పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ దీకొండ రమేష్




**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)**

డ్రగ్స్‌కి బానిసైతే భవిష్యత్తు అంధకారం – పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే జీవితం చీకటిమయం అవుతుందిఅని తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలి – మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తప్పవు ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ . దసరా పండుగను కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమైక్యంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా గ్రామాల్లో జరిగే జమ్మి వేడుకలు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగాలని, అందరూ పరస్పర సహకారంతో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ% చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తు పాడు చేసుకోకూడదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటోందని గుర్తుచేశారు. డ్రగ్స్ వినియోగం, విక్రయం, సరఫరా, గంజాయి పండించడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్ర నేరాలని, వాటిలో ఇరుక్కుంటే తప్పించుకోవడం అసాధ్యమని స్పష్టం చేశారు. అలాగే రాత్రి వేళల్లో రహదారుల వెంట బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, అలాంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఒక్కసారి పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే యువకుల భవిష్యత్తు అంధకారమవుతుందని, ఇలాంటి పరిస్థితులకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా క్రమంగా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లోని యువజన సంఘాలు పోలీసులకు సహకరించి మత్తు నియంత్రణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలని, పండుగ ఆనందాన్ని సమైక్యంగా పంచుకోవాలని ఎస్ఐ దీకొండ రమేష్ ప్రజలను కోరారు.

# స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 01 అక్షరం న్యూస్**

బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల లిఅదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్‌లి లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్దత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 01 అక్షరం న్యూస్**

సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

# దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్

**మహబూబాబాద్ /కేసముద్రం / అక్టోబర్ 1/కేసముద్రం :**

–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో దన్నసరి గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్.వారితోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు వేం అజిత్ రెడ్డి, కన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బానోత్ అభిషేక్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ఉప్పరపల్లి గ్రామ ప్రజలకు రావణాసుర బొమ్మ దాతగా సమ్మయ్య గౌడ్ చిలువేరు

## అడిగిన వెంటనే కాదనకుంటా ఇచ్చేవాడు సమ్మి గౌడ్





**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 1/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గత 20 సంవత్సరాల నుండి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతుగా రావణాసుర బొమ్మకు దాతగా నిలిచారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలంతా కలిసి దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చేస్తున్నటువంటి రావణాసుర వద కార్యక్రమంలో నన్ను మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతోపాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా గ్రామ యువత యూత్ మాట్లాడుతూ అన్నా మా గ్రామం నుండి మా యువత యూత్ అడిగిన వెంటనే స్పందించి దసరా ఉత్సవాలలో భాగంగా రావణ సుర వద కార్యక్రమానికే కాదు మీరు మా గ్రామంలో పేదింటికి ఒక బిడ్డగా ఆడబిడ్డలకు అన్నగా యువతకు సోదరునిగా గ్రామ ప్రజలకు ఒక బిడ్డగా మీరు చేస్తున్నటువంటి సేవలు మరువలేనివని సమ్మి గౌడ్ ఫౌండేషన్ పట్ల వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి,ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్,పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్,ఎండి షబ్బీర్,ప్రవీణ్, శ్రీకాంత్,గంట రవి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 01, అక్షరం న్యూస్.**

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 జయంతి సందర్భంగా పట్టణంలోని బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తో పాటు కుటుంబ సబ్యులు అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్వర్గీయ బిరుదు రాజమల్లు సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు కూడ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రెండు కంప్యూటర్ల బహూకరణ

## రీజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక జన్మదినం సందర్భంగా అందజేత



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు సాంకేతిక సౌకర్యాలు కల్పించేందుకు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320%+% రీజియన్-8 చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక ముందడుగు వేశారు. తన పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆర్థిక సహకారంతో రెండు కంప్యూటర్లను గ్రంథాలయానికి బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా రేకులపల్లి శశాంక మాట్లాడుతూ, "జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి ప్రతిరోజు అనేకమంది యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి వస్తున్నారు. ఆధునిక సాంకేతిక వనరులు లేకపోవడం వల్ల వారికి కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆన్‌లైన్ ద్వారా కావలసిన సమాచారాన్ని సేకరించుకోవడానికి, ఇంటర్నెట్ వనరులను సద్వినియోగం చేసుకునేందుకు ఈ రెండు కంప్యూటర్లు ఉపయోగపడతాయి. నిరుద్యోగులు వీటిని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఇంచార్జి మహమ్మద్ గఫార్ మాట్లాడుతూ, "గ్రంథాలయానికి కంప్యూటర్ల బహుకరణ చాలా అవసరమైన సమయంలో లభించింది. ఇవి అభ్యర్థులకు ఎంతో ఉపయుక్తం అవుతాయి. లయన్ శశాంక గారి సహకారం అభినందనీయం" అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ రేకులపల్లి సుష్మ, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ మైక్రో కాబినెట్ మెంబర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ లయన్ కావేటి రాజగోపాల్, లయన్ వేల్పుల రమేష్, క్లబ్ సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ %ణమా% మూర్తి, లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రంథాలయ వాతావరణాన్ని మరింత సాంకేతికంగా అభివృద్ధి చేసిందని పాల్గొన్న సభ్యులు పేర్కొన్నారు.

# గ్రూప్-2కు ఎంపికైన కాల్వ శ్రీరాంపూర్ యువకుడు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బంగారి కిరణ్ జీవనల, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ఝూరాజ%) నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో విజయాన్ని సాధించారు. స్థానిక జడ్చర్లలోని బిట్‌మెకానికల్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసిన కిరణ్ జీవనల, అనంతరం హైదరాబాదులో సివిల్ ప్రిపరేషన్ కొనసాగించారు. ఇప్పటికే ఆయన గ్రూప్-4, గ్రూప్-3 పరీక్షల్లో ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం గ్రూప్-4లో జూనియర్ అసిస్టెంట్‌గా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో ట్రెయినీగా సేవలు అందిస్తున్నారు. తాజాగా ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో కూడా ఎంపిక కావడంతో కిరణ్ మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. విద్యావంతులైన నిరుద్యోగులకు ఆయన విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని స్థానికులు అభినందనలు తెలిపారు.

# లిమ్రా సానియాను ఆదర్శంగా తీసుకోవాలి



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), అక్టోబర్ 01, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి అనంతరం లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని వరంగల్ ప్రతిమా మెడికల్ కళాశాలలో ఏం.బి.బి.ఎస్ సీటు సాధించిన లిమ్రా సానియాకు గురువారం రోజు కళాశాల సెక్రటరీ తో పాటు కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందనలు తెల్లిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శశాంక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో డే స్కాలర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య అభ్యసించి నప్పటికి మెడికల్ సీటు సాధించవచ్చని నిరూపించిన లిమ్రా సానియా చాలామంది విద్యార్థులకు ఆదర్శమని తెలిపారు. విద్యార్థిని ను ప్రోత్సహించిన లిమ్రా సానియా తండ్రి సాదిక్ పాషా కూడా అభినంధించారు. విద్యార్థులకు ఇంటర్ విద్యతోపాటు ఇంజనీరింగ్,ఎంబిబిఎస్ కు సరైన శిక్షణ ప్రోత్సాహం ఇస్తున్నటువంటి అధ్యాపక బృంధ సేవలను ప్రశంసించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల బారీ డంప్ స్వాధీనం






**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల అక్టోబర్ 1/ అక్షరం న్యూస్/**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కవర్గట్ట (ఎఫ్ ఓ బి) అడవి ప్రాంతంలో కోబ్రా 108 బెటాలియన్ మావోయిస్టుల కోసం గస్తీ మరియు శోధన ఆపరేషన్ చేస్తున్న సమయంలో బెటాలియన్ సిబ్బందిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు భూమి కింద దాచి ఉంచిన భారీ డంప్ ను అతి చాకచక్యంగా బెటాలియన్ సిబ్బంది కనుగోని స్వాధీనం చేసుకున్నారు. బెటాలియన్ సిబ్బంది స్వాధీనం చేసుకున్న వస్తువులు గన్ పౌడర్ బిజిఎల్ సెల్ కార్బన్ వైర్ బి జి ఎల్ రౌండ్ ఆర్డినెక్స్ ఎలక్ట్రికల్ డిటోనేటర్ నాన్ ఎలక్ట్రికల్ డిటోనేటర్ బాణసంచా బాణసంచా బాంబ్ ఇంప్రూవైజ్డ్ బ్యారెల్ లో ఉపయోగించే ఇనుప రాడ్ ఇంప్రూవైజ్డ్ గ్రినేట్ క్రిస్టల్ షుగర్ మరియు రైఫిల్ బోనేట్ ఇనుప పట్టుకారు ఐరన్ రాడ్ ఐరన్ కట్టర్ బ్యాటరీ సోలార్ ఇన్విలేటర్ లిథియం బ్యాటరీ స్పూల్ వైర్ రాగి తీగ స్టీల్ కంటైనర్ ప్లాస్టిక్ డ్రమ్ స్టీల్ పైపు ఐరన్ ఫైల్ స్టీల్ ప్లేట్స్ (చిన్నవి మరియు పెద్దవి ) స్టీల్ వైర్ మావోయిస్టుల యూనిఫారం క్రోబ్రా నమూనా పోరాటాల వస్త్రం పట్టు వస్త్రం ఎరుపు వస్త్రం ఆకుపచ్చ వస్త్రం భారీ మొత్తంలో ప్రాణాంతక పదార్థాలతో పాటు రోజువారి ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. భద్రతా బలగాల అప్రమత్తతో మావోయిస్టుల కుట్రను భగ్నం చేశారు.






# అందరికి అందుబాటులో 'సెల్ బే'



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రం అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో బుధవారం కొత్తగా 'సెల్ బే' మొబైల్ షోరూమ్ ప్రారంభమైంది. రియల్‌మీ సీఈఓ ఇవాస్ లీ ఫీత కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇవాస్ లీ మాట్లాడుతూ తెలంగాణలో మొదటి సారిగా 'సెల్ బే' షోరూమ్ ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. అన్ని రకాల స్మార్ట్ ఫోన్లు ప్రజలకు సరసమైన ధరలకే అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 లక్షల విలువైన బహుమతులు గెలుచుకునే కూపన్లు వినియోగదారులకు అందజేయబడతాయని చెప్పారు. కార్యక్రమంలో ఒప్పో సేల్స్ డైరెక్టర్ వంశీకృష్ణ, సెల్ బే ఎండీ సోమా నాగరాజు, ప్రముఖులు సుహాస్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యే ని,డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి ని,ఆహ్వానించిన దసరా ఉత్సవ కమిటీ సభ్యులు



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 1/అక్షరం న్యూస్ :-**

విజయదశమి పర్వదినం పురస్కరించుకొని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఆర్ఓబి ఫ్లైఓవర్ ఉప్పరపల్లి రోడ్ అక్టోబర్ రెండో తేదీ సాయంత్రం నిర్వహించనున్న రావణ దాహనకండ,దసరా సంబరాలలో పాల్గొనాలని కోరుతూ మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ ని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ను శాల్వతో సత్కరించి ఆహ్వానించిన దసరా ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో దన్నసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు,జాటోత్ హరీష్ నాయక్,గూగులోత్ వీరు నాయక్,భూమటీ పురుషోత్తం రావు, బానోత్ చిన్న వెంకన్న,శీలం సతీష్,ఎండీ తాజ్జోదీన్,అల్లం గణేష్ యాదవ్,కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్,తరాల వీరేష్, ఉన్నారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న అల్లం నాగేశ్వర్ రావు



**మహబూబాబాద్ /కేసముద్రం/అక్టోబర్ 1 /అక్షరం న్యూస్ :-**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 28 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిలుగుల భాస్కర్ ఆహ్వానం మేరకు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ హరీష్ నాయక్, గూగులోత్ వీరు నాయక్, భూమటి పురుషోత్తం రావు,బానోత్ చిన్న వెంకన్న,శీలం సతీష్,ఎండీ తాజోద్దీన్,అల్లం గణేష్ యాదవ్,కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్,తరాల వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

# రేడియం అప్రాన్లు, రెయిన్ కోట్‌లు పంపిణీ



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 01, అక్షరం న్యూస్.**

గురువారం రోజు సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ రమణ రావు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా రేడియం అప్రాన్లు,రేయిన్ కోట్ లు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ నీటి సరఫరా సిబ్బంది ఫీల్డ్ స్టాఫ్ కు కూడ రేయిన్ కోట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ తో పాటు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఇలా ఉంటేనే స్వేచ్ఛగా.. స్వతంత్రంగా..!



మహిళలుగా మనం అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నాం. స్వతంత్రంగా జీవిస్తున్నాం. అయితే డబ్బు, కెరీర్... ఇలాంటి వాటిలోనే కాదు.. జీవితానికి సంబంధించిన అన్ని అంశాల్లోనూ స్వతంత్రంగా జీవించగలిగితేనే మనం కోరుకునే సంతృప్తి లభిస్తుంది. ఈ క్రమంలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించడానికి దోహదపడే కొన్ని అంశాలేంటో చూద్దాం...ఆత్మవిశ్వాసంతో ముందుకు..ఏ విషయంలోనైనా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయం మన సొంతమవుతుందనే విషయం తెలిసిందే. అయితే కొన్ని విషయాల్లో లోపల ఏదో భయం, బెరుకు మనల్ని వెంటాడుతూ స్వేచ్ఛగా జీవించకుండా అడ్డుపడుతూ ఉంటాయి. ఉదాహరణకు.. మీకు పాటలంటే చాలా ఇష్టం.. మీ గొంతు కూడా చాలా శ్రావ్యంగా ఉంటుంది. కానీ ఎవరిముందైనా పాడమంటే మాత్రం చాలా భయం. దీనివల్ల మీకున్న అవకాశాలను కోల్పోవడమే కాదు.. మీలోని ప్రతిభను నలుగురికీ చూపే అవకాశాన్నీ చేజార్చుకుంటారు. దీనికి బదులుగా కొద్దిగా ధైర్యం తెచ్చుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిపోతే విజయం మీ వెంటే ఉంటుంది. అయితే దారిలో అపజయాలు ఎదురైనా సరే మనోధైర్యంతో ముందుకు సాగాల్సి ఉంటుంది. దీనివల్ల స్వేచ్ఛగా మన జీవితంలో ఏం చేయాలనుకుంటున్నామో అవన్నీ చేసే అవకాశం మనకు లభిస్తుంది. మీరు నిజంగా ఎవరిమీదా ఆధారపడకుండా.. స్వతంత్రంగా జీవించాలంటే మీ సంపాదన మీకే ఉండాలి. అయితే సంపాదించే డబ్బును విచ్చలవిడిగా కాకుండా అవసరమున్న సందర్భాల్లో జాగ్రత్తగా ఖర్చు పెట్టడం నేర్చుకోవాలి. అంతేగానీ మా డబ్బు.. మా ఇష్టం.. దేనికైనా ఖర్చు పెట్టుకుంటామంటే.. భవిష్యత్తు అవసరాలకు డబ్బు మిగలదు. దీనివల్ల ఇతరులపై ఆధారపడే పరిస్థితులు ఎదురుకావచ్చు. ఇలా ఇతరుల మీద ఆధారపడటం వల్ల స్వతంత్రం లేకుండా పోయే సందర్భాలు కూడా ఎదురవుతాయి. అందుకే ఎవరి మీదా ఆధారపడకుండా మన భవిష్యత్తుకు తగ్గట్టుగా మనమే ప్లాన్ చేసుకొని పొదుపు చేస్తే ఆర్థికంగానూ ఎవరిమీదా ఆధారపడకుండా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో జీవించగలుగుతాం. ఎవరితో అయినా సరే.. భయపడకుండా మనసులోని భావాలను స్వేచ్ఛగా వెల్లడించే గుణం అలవాటు చేసుకోవడం మంచిది. ఇతరులతో మాట్లాడటానికి భయపడితే మనలోని భావాలన్నీ లోపలే మిగిలిపోతాయి. అలా భావాలన్నీ గూడుకట్టుకొని మిగిలిపోయినప్పుడు జీవితంలో అసంతృప్తి మాత్రమే మిగులుతుంది. ఒక్కోసారి కెరీర్లో కొన్ని చక్కటి అవకాశాలను కూడా కోల్పోవాల్సి రావచ్చు. మీ జీవితం అలా కాకుండా ఉండాలంటే ఎంతమంది ముందైనా మీ మనసులోని మాట చెప్పడానికి వెనకడుగు వేయొద్దు. ఎదుటివారు మీకంటే వయసులోనో, హోదాలోనో పెద్దవారని భయపడాల్సిన అవసరం లేదు. మీ అభిప్రాయాలు తప్పు కానంతవరకూ మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. అలాగే ఇతరులు మీ మీద అభాండాలు వేస్తున్నప్పుడు మిమ్మల్ని మీరు కాపాడుకోవడం కూడా మర్చిపోవద్దు. మీకు నచ్చిందే..స్వతంత్రంగా బతకడానికి మంచి నడవడిక, విద్యాబుద్ధులు కూడా చాలా అవసరం. వీటివల్ల భవిష్యత్తుకు ఉపయోగపడే నైపుణ్యాలు అలవడతాయి. అలాగే ప్రపంచంలో ఏం జరుగుతోందో ఎప్పటికప్పుడు మనల్ని మనం అప్‌డేట్ చేసుకోవడమూ ముఖ్యమే. ఇవన్నీ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు దోహదపడతాయి. అయితే చదువు, ఉద్యోగం విషయంలో వేరొకరి మీద ఆధారపడి నిర్ణయాలు తీసుకోవద్దు. మీ మనసు చెప్పిన రంగాన్ని ఎంచుకోవడం వల్ల ఆ వృత్తిలో మీరు ఉన్నత స్థానాలకు ఎదగగలుగుతారు. అలా కాకుండా ఎవరో చెప్పారని మీ కెరీర్‌ని ఎంచుకుంటే మీకు నచ్చని వృత్తిలో మిగిలిపోవాల్సి రావచ్చు..మీరే బెస్ట్!మీ మనసు స్వతంత్రంగా ఆలోచించాలంటే మిమ్మల్ని మీరు ఇంకొకరితో పోల్చుకోవడం మానేయాలి. ఒకరితో పోల్చుకుంటూ ఉండటం వల్ల వాళ్ల దగ్గర ఉన్నదాన్నే మనసు కోరుకుంటూ ఉంటుంది. జీవితంలో మీకు ఎందులో అసలైన ఆనందం లభిస్తుందో మీ మనసు మీకు సూచించలేకపోతుంది. అందుకే ప్రతి విషయంలోనూ మీరే బెస్ట్ అనుకోండి. ఇతరులతో పోల్చుకోవద్దు. నెగెటివ్ ఆలోచనలను మీ దరిదాపుల్లోకి కూడా రానివ్వద్దు. ఇతరులతో పోలిక వల్ల అసూయ, ద్వేషం లాంటి నెగెటివ్ ఫీలింగ్స్‌కి మీరు దగ్గరవుతారు. అందుకే మీలో ఉన్న మంచి లక్షణాలను తెలుసుకోండి. ఏదైనా సందర్భంలో ఇతరులతో పోల్చుకున్నా దాన్ని నెగెటివ్‌గా కాకుండా పాజిటివ్‌గా తీసుకొని వారిలోని మంచి గుణాలను మీరూ అలవర్చుకోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల మీ మనసు ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఉంటుంది.

# మీ వయసు ప్రకారం రోజుకు ఎన్ని కేలరీలు తినాలో తెలుసా.. ఈ చార్ట్ చూడండి..



నిత్యం ఆరోగ్యంగా ఉండేందుకు బరువును అదుపులో ఉంచుకోవడం ఎంత అవసరమో.. రోజూ శరీరానికి సరిపడినంత తినటమూ ఎంతో ముఖ్యం. మనం తినే ఆహారంలో ఏ స్థాయిలో కేలరీలు ఉన్నాయని మనం గమనించుకున్నప్పుడే ఈ రెండు అంశాల మధ్య సమతుల్యత ఏర్పడుతుంది. అంతే కానీ, చిన్నపిల్లల్లాగా అరకొరగా తింటూ ఆకలి చంపుకున్నారో లేని పోని అనర్థాలు రావడం ఖాయం. వయసు మారేకొద్దీ ప్రతి ఒక్కరూ రోజూవారీ తీసుకోవాల్సిన కేలరీల మోతాదు మారుతుందనే విషయం తప్పక గుర్తుంచుకోండి. ఈ చార్ట్ ఫాలో అయ్యి ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకోండి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకునే కేలరీలను కేలరీలు తీసుకోవడం, ఖర్చు చేయడంలో సమతుల్యత పాటించడం చాలా ముఖ్యం. మనం ఖర్చు చేసే దానికంటే ఎక్కువ కేలరీలు తీసుకుంటే అదనపు కొవ్వు నిల్వలు తయారయ్యే ప్రమాదముంది. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. వ్యక్తుల వయస్సు, జెండర్, బరువును బట్టి రోజువారీ కేలరీల అవసరాలు మారుతూ ఉంటాయి. అందువల్ల, డైటీషియన్ సలహా ప్రకారం సమతుల్య ఆహారం ద్వారా కావాల్సినంత కేలరీలు మాత్రమే తీసుకోండి. కేలరీలు అంటే ఏమిటి..కేలరీలు అంటే ఆహారంలో లభించే శక్తి. మనం తినే ప్రతిదానిలో కేలరీలు ఉంటాయి. ఉదాహరణకు 100 గ్రాముల బియ్యం 156 కేలరీలు,30 గ్రాముల బాదం 169 కేలరీలు, 100 గ్రాముల చీజ్ 282 కేలరీలు కలిగి ఉంటాయి. రోజువారీ కేలరీల అవసరాలను అంచనా వేయడం :డేటా విశ్లేషణ ఆధారంగా జీవనశైలిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు:నిశ్చల జీవనశైలి : తక్కువ శారీరక శ్రమ కలిగిన వ్యక్తులు అంటే ఎక్కువ సమయం కూర్చుని లేదా పరిమితంగా నడిచేవారు. మధ్యస్థంగా చురుకైన జీవనశైలి: చురుకైన జీవనశైలి జాబితాలో మితంగా నడవడం, తేలికపాటి శారీరక శ్రమ లేదా ఇంటి పనులు చేసేవారు ఉంటారు. చురుకైన జీవనశైలి:అత్యంత చురుకైన జీవనశైలి వర్గానికి చెందిన వారు అధిక స్థాయిలో పనులు చేస్తారు. ఇలాంటి వారు క్రమం తప్పకుండా వ్యాయామం, తరచుగా నడవడం వంటి వాటిని తమ దినచర్యలలో తప్పక భాగం చేసుకుంటారు. పైన చార్ట్‌లో ఇచ్చిన కేలరీల సిఫార్సులు ఆరోగ్యకరమైన బరువు ఉన్న వ్యక్తులకు వర్తిస్తాయి. ఒకవేళ మీరు బరువు పెరగాలంటే సిఫార్సు చేసిన మొత్తం కంటే అదనంగా 500 కేలరీలు తీసుకోండి. బరువు తగ్గాలంటే సూచించిన మొత్తం కంటే 500 కేలరీలు తక్కువగా తినాలని లక్ష్యంగా పెట్టుకోండి. మీ నిర్దిష్ట అవసరాలు, ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా డైటీషియన్‌ను సంప్రదించి వ్యక్తిగత సలహా పొందేందుకు ప్రయత్నిస్తే మరీ మంచిది.




# 1,160 కోట్ల బ్యారళ్ల చమురు నిక్షేపాలు

## పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ వెల్లడి

న్యూఢిల్లీ: అండమాన్ సముద్ర జలాల్లో భారీ చమురు నిక్షేపాలు బయటపడినట్టు సమాచారం. ఈ సముద్రంలో చమురు, సహజవాయు నిక్షేపాల కోసం ప్రభుత్వ రంగంలోని ఆయిల్ ఇండియా, ఓఎన్‌జీసీ జరుపుతున్న అన్వేషణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ సముద్ర జలాల్లో దాదాపు 1,84,440 కోట్ల లీటర్ల (సుమారు 1,160 కోట్ల బ్యారళ్లు)కు సమానమైన భారీ చమురు నిక్షేపాలు గురించిన శుభవార్త త్వరలోనే దేశ ప్రజలకు అందిస్తామని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ నిక్షేపం ఇటీవల దక్షిణ అమెరికాలోని గయానాలో కనుగొన్నంత భారీ స్థాయిలోనే ఉంటుందన్నారు. దీంతో దేశ చమురు, గ్యాస్ ఉత్పత్తిలో అండమాన్ నికోబార్ దీవులు కూడా చేరనున్నాయి. హెస్ కార్పొరేషన్, చైనాకు చెందిన సీఎన్ఓఓసీ కంపెనీలు గయానాలో ఇటీవల 1,160 కోట్ల పీపాల భారీ చమురు నిక్షేపాన్ని కనుగొన్నాయి. దీంతో చమురు నిక్షేపాలపరంగా గయానా ప్రపంచంలో 17వ స్థానానికి చేరింది. వెలికితీత ఖర్చే..అయితే అండమాన్ సముద్రంలో చమురు, గ్యాస్ నిక్షేపాల వెలికితీత అంత తేలిక కాదని కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ తెలిపారు. ఇందుకోసం ఒక్కో బావి తవ్వకం కోసం ఎంతలేదన్నా 10 కోట్ల డాలర్ల (సుమారు రూ.850 కోట్లు) వరకు ఖర్చవుతుందన్నారు. గయానాలోనూ కొత్త చమురు, గ్యాస్ నిక్షేపాల ఆచూకీ కోసం 44 బావులు తవ్వాల్సి వచ్చింది. ఇందుకోసం అధునాతన టెక్నాలజీతో పాటు ఒక్కో బావి తవ్వకం కోసం 10 కోట్ల డాలర్ల వరకు ఖర్చు చేశారు. గత ఆర్థిక సంవత్సరం ఓఎన్‌జీసీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో చమురు, గ్యాస్ నిక్షేపాల అన్వేషణ, ఉత్పత్తి కోసం రూ.37,000 కోట్ల ఖర్చు చేసింది. ఇందులో పెద్ద మొత్తం అండమాన్, నికోబార్ సముద్ర జలాల్లో బావుల తవ్వకం కోసం ఖర్చు చేసినట్టు అధికార వర్గాలు చెప్పాయి. చమురుకు ఢోకా లేదు..మరోవైపు మన దేశంలో ముడి చమురుకు ఎలాంటి కొరత లేదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం మూడు నెలల అవసరాలకు సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నట్టు తెలిపాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అధికార వర్గాలు ఈ విషయం వెల్లడించడం విశేషం. అయితే ఇరాన్ హార్మోజ్ జలసంధిని మూసివేస్తే మాత్రం మన చమురు సరఫరాలకు ముప్పు తప్పకపోవచ్చన్నారు. ఆ ప్రమాదం లేనంత వరకు పీపా చమురు ధర కూడా 75 డాలర్లు మించక పోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. ఈ వారం కీలక భేటీ.. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంపై అధికార, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై చర్చించేందుకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ వారం కీలక సమావేశం నిర్వహిస్తోంది. నౌకాయాన కంపెనీలు, కంటైనర్ కంపెనీలు, ఎగుమతిదారుల, వాణిజ్యంతో సంబంధం ఉన్న ఇతర సంస్థల ప్రతినిధులనూ ఈ సమావేశానికి ఆహ్వానించినట్టు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి సునీల్ భర్త్వాల్ చెప్పారు. తాత్కాలిక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) కోసం భారత-అమెరికా మధ్య జరుగుతున్న చర్చలు జూలై 9 లోగానే ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.





# యుద్ధ భయాలు బేఖాతరు

**ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధ భయాలను పక్కన పెట్టి మదుపరులు కొనుగోళ్లపై దృష్టి సారించడంతో స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం మంచి లాభాలను...**

**యుద్ధ భయాలు బేఖాతరు 678 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్**

**రూ.3.31 లక్షల కోట్ల సంపద వృద్ధి**



ముంబై: ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధ భయాలను పక్కన పెట్టి మదుపరులు కొనుగోళ్లపై దృష్టి సారించడంతో స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం మంచి లాభాలను నమోదు చేశాయి. ఒక దశలో 747 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్.. చివరికి 677.55 పాయింట్ల లాభంతో 81,796.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 227.90 పాయింట్ల వృద్ధితో 24,946.50 వద్ద ముగిసింది. గత వారాంతంలో భారీగా పెరిగిన ముడి చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆయిల్ అండ్ గ్యాస్, ఐటీ రంగ షేర్లలో వాలూ బైయింగ్‌కు పాల్పడటం ర్యాలీకి దోహదపడింది. కాగా ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3.31 లక్షల కోట్ల పెరుగుదలతో రూ.450.52 లక్షల కోట్లకు (5.24 లక్షల కోట్ల డాలర్లు) చేరింది.

నెలాఖరుకు హెచ్‌డీబీ ఫైనాన్షియల్ ఐపీఓ: హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్ల ఐపీఓ ఈ నెలాఖరులో (25-27తేదీల్లో) మార్కెట్లోకి రానున్నట్లు సమా చారం. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో ఇప్పటివరకిదే అతిపెద్ద ఐపీఓ కానుంది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.62,000 కోట్ల మార్కెట్ విలువను ఆశిస్తోంది.

# ధనియాలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

ధనియాలను మనం వంటి ఇంటి మసాలా దినుసులుగా ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ దినుసులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ధనియాలను ఉపయోగిస్తారు. అలాగే మసాలా వంటకాల్లోనూ వీటిని వాడుతారు. అయితే కేవలం రుచి, వాసనను అందిండమే కాదు, మనకు ఇవి ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తాయి. ధనియాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలతో తయారు చేసే నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుందని వారు చెబుతున్నారు. ధనియాల నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గిపోతాయి.

షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌కు.. ధనియాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ధనియాల నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. వీటిల్లో క్వర్సెటిన్, టెర్పినైన్, టోకోఫెరాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ధనియాల నీళ్లను తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

ఏ సమయంలో తాగాలి..?బరువు తగ్గాలనుకునే వారు, లివర్ వ్యాధులు ఉన్నవారు, చర్మ సమస్యలకు కూడా ధనియాల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మోకాళ్లు, కీళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ధనియాల నీళ్లను తాగితే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. ధనియాల నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగవచ్చు. లేదా భోజనం చేయడానికి 45 నిమిషాల ముందు తాగాలని ఆయుర్వేదం చెబుతోంది. ధనియాలను రాత్రి పూట నీటిలో నానబెడితే మరుసటి రోజు మొత్తం ఆ నీళ్లను కొద్ది కొద్దిగా కూడా తాగుతూ ఉండవచ్చు.

ఇలా కూడా చేయవచ్చు..ఇక ధనియాల నీళ్లను కేవలం ధనియాలను నానబెట్టి మాత్రమే కాదు, ధనియాలను నీటిలో వేసి మరిగించి కూడా తయారు చేయవచ్చు. ఇలా ఏ రకంగా అయినా సరే ధనియాల నీళ్లను తయారు చేసి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలు అనేక వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయని అంటున్నారు. అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ధనియాల నీళ్లను తాగకూడదు.



# పాయాను తరచూ తింటే కలిగే లాభాలు ఇవే..



చల్లని వాతావరణంలో వేడి వేడి పాయా తింటే వచ్చే మజానే వేరుగా ఉంటుంది కదా. పాయాను చాలా మంది రోటీలతో తింటారు. బ్రెడ్‌తో కూడా తినవచ్చు. కొందరు అన్నంతో తింటారు. ఎలా తిన్నా కూడా పాయా మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పాయా సూప్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాయా సూప్‌ను తీసుకోవడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో కొల్లాజెన్ ఉంటుంది. ఇది వండిన తరువాత గెలాటిన్‌లా మారుతుంది. ఈ క్రమంలో గెలాటిన్ మన శరీరానికి ఉపయోగపడే అనేక అమైనో ఆమ్లాలను కలిగి ఉంటుంది. అమైనో ఆమ్లాలు మనకు శక్తిని అందిస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. కనుక పాయాను తింటే శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు.

ఎముకల ఆరోగ్యానికి.. పాయాలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇందులో విటమిన్లు ఎ, కె, పలు రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ కూడా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పాయాను తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో అనేక రకాల జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. పాయాను తింటే ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు పాయాను తింటే మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. కీళ్లలో అరిగిన గుజ్జు తిరిగి ఉత్పత్తి అవుతుంది. దీంతో కీళ్లు మళ్లీ యథావిధిగా పనిచేస్తాయి. నొప్పులు తగ్గుతాయి.

జీర్ణ వ్యవస్థకు.. పాయాను తరచూ తినడంవల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పాయా వల్ల మన శరీరంలోకి విడుదలయ్యే గెలాటిన్ జీర్ణ వ్యవస్థలో పలు అమైనో ఆమ్లాలను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. గ్లూటామైన్, గ్లైసీన్ అనే అమైనో ఆమ్లాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణాశయ గోడలను ఆరోగ్యంగా ఉంచుతాయి. పాయాను తరచూ తింటే అల్సర్, ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ సరిగ్గా ఉంటుంది. పాయాలో అనేక అమైనో ఆమ్లాలతోపాటు జింక్, ఐరన్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వ్యాధుల నుంచి త్వరగా కోలుకునేలా చేస్తుంది. వీరు తినకూడదు..పాయా ఉత్పత్తి చేసే కొల్లాజెన్, జెలాటిన్ వల్ల చర్మ ముడతలు పడకుండా దృఢంగా ఉంటుంది. అందువల్ల పాయాను తరచూ తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. కండరాల నిర్మాణానికి కూడా పాయా ఎంతగానో దోహదం చేస్తుంది. పాయాను తింటుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుతాయి. పాయా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొన్ని రకాల వ్యాధులు ఉన్నవారు దీన్ని తినకూడదు. కిడ్నీ వ్యాధులు ఉన్నవారు, శరీరంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు, గౌట్ సమస్యతో బాధపడుతున్నవారు, సోడియం స్థాయిలు అధికంగా ఉన్నవారు పాయాను తినకూడదు.

# పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..?

పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు. పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది బావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటంటే..

రోజుకు ఎంత తాగాలి..?పాలకూర జ్యూస్‌ను రోజుకు 120 నుంచి 240 ఎంఎల్ మోతాదులోనే తాగాలని, అంతకు మించి తాగకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలకూర జ్యూస్‌ను వారంలో 3 లేదా 4 సార్లు తాగితే చాలు, రోజూ తాగాల్సిన పనిలేదని వారు అంటున్నారు. కేవలం పాలకూర జ్యూస్‌ను మాత్రమే కాకుండా దాంతోపాటు ఇతర పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే సమతుల ఆహారం లభిస్తుందని వారు అంటున్నారు. అయితే పాలకూర జ్యూస్‌ను ఎప్పుడూ ఒక పోషక పదార్థంగా భావించాలి తప్ప తినే ఆహారానికి బదులుగా కేవలం ఈ జ్యూస్‌ను మాత్రమే తాగి ఉండకూడదని అంటున్నారు. ఇతర ఆహారాలను కూడా తినాలని వారు సూచిస్తున్నారు.

విటమిన్ సి అందేలా..పాలకూర జ్యూస్‌తోపాటు విటమిన్ సి లభించేలా చూసుకోవాలి. దీంతో పాలకూరలో ఉండే ఐరన్‌ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అందుకు గాను పాలకూర జ్యూస్‌లో కొద్దిగా నిమ్మ లేదా నారింజ రసం కలిపి తాగాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ సమృద్ధిగా లభించి రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత



తగ్గుతుంది. ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పాలకూర జ్యూస్‌ను నేరుగా తాగితే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది. కనుక అందులో కొద్దిగా ఏదైనా ఇతర పండ్ల రసం లేదా నీరు కలిపి తాగితే మంచిది. పాలకూర జ్యూస్‌ను తాగడం కొత్తగా మొదలు పెట్టేవారు ముందు చిన్న మొత్తంలో తాగడం మంచిది. తరువాత ఎక్కువ పరిమాణం పెంచవచ్చు.

## తెలుగు తేజం తిలక్ వర్మని కలసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అయూబ్.



హైదరాబాద్ / అక్టోబర్ 1 / అక్షరం న్యూస్ –:

ఆదివారం జరిగిన ఏసియా కప్ టీ 20 ఫైనల్ లో పాకిస్థాన్ తో తలపడిన భారత్. ఉత్కంఠ మ్యాచ్ లో భారత్ ను ఒంటి చేత్తో భారత దేశ టీమ్ ను గెలిపించిన తెలుగు తేజం తిలక్ వర్మ ని స్వయంగా కలసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో ఇంకా చాలా అద్భుతమైన విజయాలు భారత్ కు అందించాలని ఆ దేవుడిని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అయూబ్.

## స్వర్గీయ బిరుదు రాజమల్లు గారి 75 వ జయంతి వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 వ జయంతి సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూర్ గేట్ దగ్గర స్థానిక నాయకులతో కలిసి రాజమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు , జిల్లా మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూసుదీర్ఘకాలం పాటు ప్రజలకు సేవలు అందించిన రాజమలన్న ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్ గా,సర్పంచ్ గా, ఎంపీపీగా, ఎమ్మెల్యేగా , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా సేవలందించి ప్రజల హృదయలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు.

బిరుదు రాజమల్లు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్ జంగం కొమురయ్య , కందుల అశోక్ పటేల్ , కారక మోహన్ రెడ్డి , ఆసరి ఎర్రయ్య , కొలిపాక వెంకటయ్య , కన్నపురం రాజు రెడ్డి , మేరా శంకరయ్య , తుమ్మల అరవిందు , కొలిపాక కనకయ్య , కర్ర శ్రీకాంత్ రెడ్డి , వంగరి విజయ్ తదితరులు పాల్గొన్నారు...

## జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్త దాతలకు సన్మానం

**అపోహలు వీడండి రక్తదానం చేసి మరొకరికి ప్రాణ దాతలు అవ్వండి: కోనేరు పూర్ణ చంద్రరావు**

**ఇంటికో రక్తదాతలను తయారు చేయడం యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ లక్ష్యం**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /1 అక్టోబర్ / అక్షరం న్యూస్ :

స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో రక్తదాతలను ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు లగడపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సభ్యులు లయన్ పూర్ణ చంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్త దాతల స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలుస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు.యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు రక్తదానంపై చైతన్యం అవగాహన కల్పించే దిశగా కృషి చేస్తున్నారని కొనియాడారు.అపోహలు, వివిధ కారణాల వల్ల ఒకప్పుడు శిబిరాలు ఏర్పాటు చేసి బతిమాలితే గానీ రక్తదానానికి ఎవరూ వచ్చేవారు కాదు. ఇప్పుడు పరిస్థితి మారింది.సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని మానవత్వం చాటుతున్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ.. రక్త దానం చేసేవారి సంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది. ఫలితంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎంతోమందికి పునర్జన్మ లభిస్తోంది.ఈ సందర్భంగా రక్త దాతలను ప్రోత్సహించడం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్,సీనియర్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జెబి బాలు, మొరిశెట్టి మోహన్ రావు,మైనేని మోహన్ రావు, కూర శ్రీధర్, ఎంవీ చౌదరి, కోనేరు నాగేశ్వరరావు,జయ కుమార్, నరసింహా రావు, ప్రకృతి ప్రేమికుడు ఇంగ్లీష్ బాలు, కమలాకర్, రాజేష్, జుబ్బు, జావిద్ , మోమిద్ వినోద్ తదితరులు పాల్గొన్నారు

# చిగురుమామిడి లోఎన్నికల కోడ్ ఉల్లంఘన..!

- మద్యం షాపులు ఖాళీ.. బెల్ట్ షాపులకు రవాణా
- విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- మితిమీరుతున్న వైన్స్ నిర్వాహకుల ఆగడాలు
- కార్లు, ఆటో, ద్విచక్ర వాహనాలపై భారీగా మద్యం అక్రమంగా తరలింపు
- అటుపక్క కన్నెత్తి చూడని అధికారులు



కరీంనగర్/చిగురు మామిడి/అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని వైన్స్ షాపులు జాతరను తలపిస్తున్నాయి. గాంధీ జయంతి ముందు రోజే వైన్ షాపుల నిర్వాహకులు లక్షల మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలించారు. ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించి, మమ్మల్ని ఆపేవారు లేరు అన్నట్లుగా యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల వెలువడిన రిజర్వేషన్లకు సంబంధించిన గ్రామాల్లో ఆశవాహులు ఇదే అదునుగా భావించి మద్యాన్ని నిల్వ చేసుకున్నారు. కరీంనగర్ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ విడుదల అయిన మరుక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చింది. కానీ దీనికి భిన్నంగా చిగురుమామిడి మండలంలో పరిస్థితులు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ఓటర్లను ఆకర్షించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా నేడు గాంధీ జయంతి కావడంతో బెల్ట్ షాప్ నిర్వాహకులు యదేచ్ఛగా మద్యం షాపుల నుంచి కార్లు,



ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై భారీ ఎత్తున మద్యమాన్ని తరలించారు. ఇదంతా జరుగుతున్న కూత వేటులో స్థానిక పోలీస్ స్టేషన్ ఉన్నా అటువైపు పోలీస్ అధికారులు కన్నెత్తి చూడలేదు. దీంతో పోలీసు అధికారులపై మండల వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా బెల్ట్ షాపుల్లో మందుబాబులు వారి జేబులను గుల్ల చేసుకుంటున్నారు. బెల్ట్ నిర్వాహకులతో స్వయంగా వైన్స్ యజమానులు కుమ్మక్కై అందిన కాడికి దోచుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఎక్సైజ్ ఎస్సైని వివరణ కోరగా.. స్పందించకపోవడం గమనార్హం. ఇలాంటి అధికారులు ఉన్నంతకాలం ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్పేలా లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.






# దసరా ఉత్సవ అవార్డ్ అందుకున్న రవీంద్రాచారి

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)

ప్రోగ్రాం సీఈవో దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సెప్టెంబర్30 2025 ఈవెంట్స్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని సురభి లైట్ ఏసీ హోటల్లో రాత్రి జరిగిన అవార్డు కార్యక్రమంలో దాండియా నైట్ దసరా ఉత్సవ అవార్డ్స్ , బెస్ట్ జర్నలిస్ట్ ఆఫ్ ది ఇయర్ 2025 గాను ఓదెల మండల కేంద్రానికి. చెందిన బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి దసరా ఉత్సవ అవార్డు ముఖ్య అతిథి సినీనటి మోనాక్షి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఈ కార్యక్రమం పండుగ ఉత్సాహం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవంతో నిండిపోయింది.ఈ కార్యక్రమా అనంతరంఅతిథులు మాట్లాడుతూ ఇటువంటి ఉత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కొత్త తరానికి పరిచయం చేస్తాయని



పేర్కొన్నారు.

ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ డాండియా నైట్స్ హైదరాబాద్‌లో సాంస్కృతిక వైభవాన్ని చాటే అద్భుతమైన ఉత్సవంగా నిలిచిందన్నారు. దసరా ఉత్సవ అవార్డ్స్ ద్వారా సమాజానికి సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు గౌరవం ఇవ్వబడుతుంది అని తెలిపారు. ఓదెల గ్రామం మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, శంకర్, ఓదెల మండల మాజీ జెడ్పిటిసి గంట రాముల యాదవ్, , పత్రికా మిత్రులు రవీంద్ర చారి కి శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో మండలానికి మరెన్నో అవార్డులు తీసుకురావాలని అభినందనలు తెలిపినారు.

## ఒకటవ వార్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా బూర యాదగిరి ఏకగ్రీవ “ఎన్నిక”

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం విలీన గ్రామమైన ఒకటవ వార్డు రగుడు అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా బూర యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో బూర యాదగిరి ఒకటవ వార్డు రగుడు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు మరియు పార్టీలకు అతీతంగా ఎవరికి ఏ ఆపద వచ్చినా స్పందించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేవారు. అందుకని ఒకటవ వార్డు రగుడు ప్రజలు అన్ని కుల సంఘాల అధ్యక్షులు బూర యాదగిరిని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బూర యాదగిరి మాట్లాడుతూ నాపై నమ్మకముతో నన్ను ఎన్నుకున్న వార్డు ప్రజలకు అన్ని కుల సంఘాల అధ్యక్షులకు యువకులకు మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విడిసి అధ్యక్షులు పోచవేని గంగయ్య, గుగ్గిళ్ళ కొమురయ్య, దొంతుల చందు యాదవ్, వంగ నరేష్, మాస బాలయ్య, పోచవేని ఎల్లయ్య, వంగ వెంకటేశం, వంగ లక్ష్మణ్, సిరిసిల్ల లింగం, సిరిసిల్ల



నర్సయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఇటిక్యాల నారాయణ, బోద శ్రీనివాస్, కాసర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్ హత్యయత్నం కేసు చేదించిన గోదావరిఖని 1 టౌన్ పోలీసులు

**కన్నతల్లిని వేధించాడని దాడి చేసిన కొడుకు స్నేహితులు**

**పది నెలలకు దొరికిన నిందితులు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదండరామాలయ సమీపంలోని సింగరేణి క్వార్టర్లో ఆర్ఎఫ్సీఎల్ అవుట్ సోర్సింగ్, ఫిజీషియన్ అసిస్టెంట్ అయిన యశ్వంత్ పై తేది :07-01-2025 న హత్యాయత్నం జరిగింది అని ఇంటి వెనుక నుంచి ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో అతని , ముఖంపై దాడి చేశారు. అతని భార్య ప్రతిమ పిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ను గోదావరిఖని ఏసీపీ రమేష్ ఆధ్వ ర్యంలో వన్టేన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, క్రైం టీమ్ వివిధ కోణాల్లో విచారణ జరిపారు. పలు కోణాల్లో విశ్లేషించిన పోలీసులు కుటుంబ సభ్యులు, బంధువులను విచారించారు. యశ్వంత్ ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలో నిందితుడి ముఖం రికార్డు కావడంతో దాని ఆధారంగా విచారణ చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా ప్రధాన నిందితుడు కన్నం ఛత్రపతినీ ఇంటి వద్ద అదుపులోకి తీసుకోని విచారించగ ఈ నేరంలో పాలుపంచుకున్న



మిగతా నిందితుల వివరాలను తెలుపడం జరిగింది. నిందితుని సమాచారం మేరకు మిగతా వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి బుధవారం వారిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరుగుతుందని గోదావరిఖని వంటకం ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు

**నలుగురు నిందితుల అరెస్ట్...**

నిందితుల వివరాలు

1. కన్నం ఛత్రపతి %ం/శీ% శ్రీనివాస్, 20%ఎతీం%, స్టూడెంట్, విఠల్ నగర్, గోదావరిఖని.

2.నల్లగుల ప్రసాద్ ఏ సన్నీ %ం/శీ% సదయ్య, 20%ఎతీం%,విఠల్ నగర్, గోదావరిఖని

3.అనవేని సాయి తేజ ఏ బచ్చలి చింటూ %ం/శీ% నారాయణ, 26%ఎతీం%, కార్ డ్రైవర్, రాం నగర్, గోదావరిఖని

4.కన్నం సంధ్య %ు/శీ% శ్రీనివాస్, కాంట్రాక్టు బేస్డ్ నర్స్, సింగరేణి ఏరియా, హాస్పిటల్, విఠల్ నగర్, గోదావరిఖని. ౹(పరారిలో ఉన్నది)౹

స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు

కత్తి 03 సెల్ ఫోన్ లు

వివరాల్లోకి వెళితే....

నిందితుడు కన్నం చత్రపతి %ూ/శీ% శ్రీనివాస్, %ఘుస్త్రవ. 20ఎతీం%, కులం. మాదిగ, : విద్యార్థి, నిందితుడు తల్లి కన్నం సంధ్య సింగరేణి హాస్పిటల్ నందు కాంట్రాక్టు పద్ధతిలో స్టాఫ్ నర్స్ గా పని చేస్తుంది. సంధ్య హాస్పిటల్ నందు పనిచేసే క్రమంలో అక్కడే పని చేస్తున్నటువంటి మాడుగుల నాగరాజు, మాడుగుల దేవి అనే వ్యక్తులు హాస్పిటల్ లో పేషెంట్స్ కి డైపర్స్ మార్చే పనిలో పనిచేస్తుంటారు.

మాడుగుల నాగరాజు,మాడుగుల దేవి స్, సంధ్య వద్దకు వచ్చి బెడ్ కి పరిమితమైన పేషంట్స్ ఉంటారు. వారికీ చికిత్స చేయుటకు పని చేస్తారని అడగగా యశ్వంత్ వద్ద డి ఎన్ హెూమ్ కేర్ సర్వీస్ నడిపే వ్యక్తి అదిక డబ్బులు తీసుకుని మీకు తక్కువ డబ్బులు ఇస్తూ పని చేయి%శీ%చుకుంటున్నాడు. అలాంటి వ్యక్తి వద్ద నేను పని చేయలేను అని చెప్ప గా సంధ్య మాట్లాడిన మాటలు నాగరాజు, భార్య దేవి యశ్వంత్ కి చెప్పగా యశ్వంత్ రెండు మూడుసార్లు అసభ్య పదజాలంతో తిడుతూ, వేరే వ్యక్తులతో అక్రమ సంబంధాలు అంట కట్టినదని బాధపడి ఈ విషయం నిందితుడు ఛత్రపతి కి వచ్చి చెప్పుకోగా నిందితుడు ఛత్రపతి బాధపడి తన స్నేహితులైనటువంటి అనవేన సాయి తేజ ఏ చింటూ, నల్లంగుల ప్రసాద్ఏసన్నీ అనే వ్యక్తులకు చెప్పుకొని బాధపడి యశ్వంత్ నీ ఏదైనా చేస్తే గాని నా పగ చల్లారాదు అని స్నేహితులకు చెప్పి, వాళ్లని కూడా నాకు సహకరించమని చెప్పగా వారు ఒప్పుకున్నారు.

తేదీ 7-01-2025 రోజున అందాద ఉదయం 11:00గంటల నుండి 12:30 గంటల సమయం లో ఛత్రపతి, నా తల్లి, అనవేణి సాయి తేజ ఏ చింటూ, నల్లంగుల ప్రసాద్ ఏ సన్నీ అందరం కలిసి యశ్వంత్ పై దాడి చేద్దామని ప్లాన్ చేసుకొని ఇంటి లోపలికి వెనుక గోడ దూకి వెళ్లారు. తల్లిని తిట్టాడు అనే కోపం ఛత్రపతి కత్తితో ఆర్ఎంపి యశ్వంత్ పైన విచక్షణ రహితంగా ముఖం పైన, తల పైన నరుకగా యశ్వంత్ అక్కడే కింద పడిపోయినాడు.

అనంతరం అందరు ఇంటి వెనకాల ఉన్న గోడదూకి వెనుక నుండి సులబ్ కాంప్లెక్స్ రోడ్ రాంనగర్ నుండి ఇంటికి వెళ్లినారు. అనంతరం పోలీసువారికి దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.

నిందితులను చాకచక్యంగా పట్టుకోవడానికి కృషిచేసిన క్రైమ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ సదానందం శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రమేష్ మధుకర్ శ్రీనివాస్లను సీఐ అభినందించారు.

# విద్యుత్ శాఖ ఏ డి ఈ మచ్చ ఐలయ్య ఆధ్వర్యంలో టీ షర్ట్స్ బహుకరణ



మహబూబాబాద్ /కేసముద్రం అక్టోబర్ 1/అక్షరం న్యూస్ :-కేసముద్రం సబ్ డివిజన్ లో ఏడీఈ మచ్చ ఐలయ్య మరియు ఏఈ రాజు,కర్ణాకర్ సబ్ ఇంజనీర్ గారి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఉద్యోగులకు దసరా కానుకగా టీజీఎన్పీడీసీఎల్ కేసముద్రం సబ్ డివిజన్ టీ షర్ట్స్ బహుకరించడం జరిగినది.ఇట్టి సందర్భంలో ఏడిఈ,ఏఈ మాట్లాడుతూ కేసముద్రం మరియు ఇనుగుర్తి మండలం లో గల విద్యుత్ వినియోగదారులకు దసరా శుభాకాంక్షలు తెలియచేస్తూ విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్త వహించాలని ఎటు వంటి విద్యుత్ సమస్యలున్న మా సిబ్బంది మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియజేయడం జరిగినది. వర్షాకాలంలో తడిసిన విద్యుత్ స్తంభాలను తాకకూడదు,బట్టలు ఆరవేసుటకు ఇనుప వైర్ ని వాడకుండా నూలు తాడు వాడాలని,బోర్ బావుల వద్ద మోటార్ కి ఎర్త్ తప్పని సరిగా చేసుకుంటూ ఐ ఎస్ ఐ మార్క్ ఉన్న విద్యుత్ పరికరాల్ని వాడాలని సూచించడం జరిగింది విద్యుత్ ని ఆదా చేయండి మా సంస్థ కి సహకరించాలని కోరటం జరిగింది.ఇట్టి కార్యక్రమం లోఏస్ ఎల్లో ఐ, ఎల్ ఎల్, ఎల్ ఎం ఏఎల్ఎం, జేఎల్ఎం,కట్టర్స్ మరియు స్పాట్ బిల్లర్స్ పాల్గొడం జరిగింది.

## శ్రీమహాదేవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 01 : మండల కేంద్రంలోని శ్రీ మహాదేవస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్ ఆధ్వర్యంలో వేద పండితులు పిండిపోలు శ్రీనివాసశర్మ మంత్రోచ్చరణాలతో బుధవారం అత్యంత భక్తి శ్రద్దలతో సుహాసిని పూజ చేశారు. అమ్మవారిని శ్రీమహిషాసురమర్దిని రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు

## కాలనీ విలేకరి సురేంద్ర పాల్ ఇకలేరు



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ప్రాంత సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ మాజీ సభ్యులు సురేంద్ర పాల్ బుధవారం మధ్యాహ్నం యైటింక్లైన్ కాలనీలోని తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య కుమారుడు ఉన్నారు. సురేంద్ర పాల్ మృతదేహం ప్రస్తుతం సింగరేణి ఏరియా హాస్పిటల్ మార్చురీలో ఉంది.

సురేంద్ర పాల్ అకాల మృతి పట్ల క్లబ్ పక్షాన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నాం. 1996 నుంచి కోల్ సిటీ విల్లేకరిగా పనిచేస్తూ వార్త విలేకరిగా అక్షర విలేకరిగా కొనసాగారు. ప్రెస్ క్లబ్ కార్యవర్గంలో జిల్లా యూనియన్ లో వివిధ పదవులలో సేవలు అందించారు.

## నగరపాలక సంస్థ వాహనాలను శుభ్రం చేసిన సిబ్బంది





జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వచ్చతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛ భారత్ మిషన్ ఆస్తుల పునరుద్దరణ చర్యలు చేపట్టారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య వాహనాలకు అవసరమైన మరమ్మత్తులు చేయించి వాటిని శుభ్రం చేశారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి అక్టోబర్ 1 అక్షరం ప్రతినిధి విజయదశమి పండుగను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, ఆత్మీయులకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. చెడు పై గెలిచే విజయానికి ప్రతీకగా దసరా పర్వదినం జరుపుకుంటారని, ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి**

తిరుమల,అక్టోబర్1 శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందనామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాడ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు.

# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు**

**పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -01 అక్షరం న్యూస్

సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి. హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయనిలి, ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు.

గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు.

గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.

జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

## సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు

**నటి దీపికా పడుకొణె సమాధానం**



గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.

## ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్



'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.

## రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి అక్టోబర్ 1 అక్షరం ప్రతినిధి దసరా పండుగను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, శ్రేయభిలాషులకు, అభిమానులకు, ఆత్మీయులకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఆయన మాట్లాడుతూ..చెడు పై గెలిచే విజయానికి ప్రతీకగా దసరా పర్వదినం జరుపుకుంటారని, ప్రజలదరు ఆనందంగా దసరా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రకాశ్, సింగర్ సైంధవిల వైవాహిక బంధానికి తెర

**పరస్పర అవగాహనతో విడాకులు**



ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్, సింగర్ సైంధవి వైవాహిక బంధంగా ముగిసింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. దాంతో దాదాపు 12 సంవత్సరాల వైవాహిక బంధం ముగిసిపోయింది.

ఇద్దరు గతకొంతకాలంగా వేర్వేరుగా ఉంటూ వస్తున్నారు. ఈ ఏడాది మార్చి 24న చెన్నైలోని మొదటి అదనపు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి సెల్వ సుందరి ఆరు నెలల గడువు గడువు ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 25న మరోసారి పిటిషన్ విచారణకు వచ్చింది. జీవీ ప్రకాశ్, సైంధవి ఇద్దరూ స్వయంగా కోర్టుకు హాజరై విడిపోవాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఈ దంపతులకు కుమార్తె ఉంది. ఎవరి వద్ద ఉంటుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. తన సంరక్షణలోనే ఉంటుందని సైంధవి చెప్పగా.. జీవీ ఇందుకు అభ్యంతరం చెప్పలేదు. ఈ క్రమంలో కోర్టు విడాకులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

జీవీ ప్రకాశ్ ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మేనల్లుడు. కోలీవుడ్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే, హీరోగానూ పలు చిత్రాల్లో నటించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు సంగీతం అందించాడు.

సైంధవి 12వ సంవత్సరాల వయసులో ఓ టీవీ షో సింగర్‌గా గుర్తింపు పొంది. విక్రమ్ అన్నియన్ (తెలుగులో అపరిచితుడు) చిత్రంతో సినీరంగంలోకి సింగర్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో పాటలు పాడింది. తెలుగులో తొలిసారిగా ఎంఎం కిరవాణి సంగీత దర్శకత్వం వహించిన 'గంగోత్రి' సినిమాలో 'రైలుబండి' పాటను ఆలపించింది. ఈ తర్వాత నాగార్జున డాన్ సినిమాలో 'ముద్దే పెట్టు ముద్దేపెట్టు' సాంగ్‌ను ఆలపించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో పాటలు పడింది.వాస్తవానికి సైంధవి జీవీ ప్రకాశ్‌కు చిన్ననాటి స్నేహితురాలు. ఇద్దరు దాదాపు 12 సంవత్సరాల పాటు ప్రేమించుకొని 2013 జూన్ 27న పెళ్లి చేసుకున్నారు.

# కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారిగా ఎంపిక

- ఎంపిడిఓ గా ఎంపికైన చిప్ప గణేష్ కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు
- గ్రూప్ 2 లో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ కు కలెక్టర్ అభినందనలు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 01 అక్షరం న్యూస్

సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్ద పల్లి జిల్లా గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు.

2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ ను కలెక్టర్ అభినందించారు.




## మన శంకరవరప్రసాద్ గారు..

### శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి




అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.




## తేరే ఇష్క్ మే టీజర్ విడుదల



బాలీవుడ్‌లో 'రాన్‌జానా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో హీరో ధనుష్ మరోసారి చేతులు కలిపారు. ఈ జంట కొత్త సినిమా 'తేరే ఇష్క్ మే' పేరుతో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీతో పాటు తమిళ భాషలో కూడా ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కృతి సనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో ధనుష్ పాత్రలోని భావోద్వేగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రేమలో మోసపోయిన వ్యక్తి ఆవేదనను ఆయన శైలిలో చూపించగా.. 'నా తండ్రి అంత్యక్రియలకు బనారస్ వెళ్లాను.. నీ కొత్త జీవితం కోసం పవిత్ర గంగాజలం తెచ్చాను. కనీసం నీ పాత పాపాలు కడుక్కో' అని కృతితో చెప్పే డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథ రాసిన ఈ సినిమాను ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# క్రీడల్లోకి రాజకీయాలను తేవొద్దు

**మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ**

తాజాగా ముగిసిన ఆసియకప్ ఎన్నడూ లేని విధంగా వివాదస్పదంగా జరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా, ఇండియా, పాకిస్తాన్ ప్లేయర్ల ప్రవర్తనతో ఈ సారి ట్రోఫీ హాట్ హాట్ గా నడిచిం. పెహల్గాం దాడికి నిరసనగా భారత క్రికెటర్లు.. పాక్ క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేసేందుకు నిరాకరించారు. రెండు లీగ్ మ్యాచ్ లతోపాటు, ఫైనల్ ముగిశాక కూడా వారు ఈ విధంగానే ప్రవర్తించారు. అలాగే పాక్ క్రికెటర్లు కూడా మైదానంలో లేకిగా ప్రవర్తించారు. బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ తుపాకితో కాల్చుతున్నట్లుగా సంబరాలు చేసుకోగా, బౌలర్ హారీస్ రవూఫ్ ఫైటర్ జెట్లు నేలకూలినట్లుగా గెశ్చర్ వేసి, ఐసీసీతో మొట్టికాయలు వేసుకున్నారు. ఈక్రమంలో టోర్నీలో దాయాదుల మధ్య జరిగిన మూడు మ్యాచ్ లు హాట్ గా నడిచాయి. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్ లో పాక్ పై 5 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కప్పును సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓవరాల్ గా ఈ టోర్నీలో మూడుసార్లు పాక్ ను ఇండియా చిత్తు చేసిం. తాజాగా ఇండియా, పాక్ ఆటగాళ్ల తీరుపై 1983 వన్డే ప్రపంచకప్ విన్నింగ్ జట్టులో సభ్యుడు, మాజీ



వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ వ్యాఖ్యానించాడు. క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని కిర్మాణీ ఘాటుగా విమర్శించాడు. తాము ఆడిన కాలంలో ఆటను, రాజకీయాలను వేర్వేరుగా చూసేవాళ్లమని, ఇండియా నుంచి పాక్ కు, పాక్ నుంచి ఇండియాకు ఆటగాళ్లు వచ్చి మ్యాచ్ లు ఆడేవారని, అయితే ప్రస్తుత తరుణంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆసియాకప్ లో ఇరుదేశాల క్రికెటర్లు .. రాజకీయాలను ఆటల్లోకి తీసుకొచ్చారని ఆక్షేపించాడు. ఆసియాకప్ లో ఆటగాళ్ల ప్రవర్తన చూసి చాలా సిగ్గుగా అనిపించిందని, ఈతరం ఆటగాళ్లకు ఏమైందని కిర్మాణి వ్యాఖ్యానించాడు. ఆసియాకప్ లో జరిగినది విచారకరమైందని, ఈ విషయంపై స్పందించాలని తనకు ఎన్నో మెసేజీలు వచ్చాయని పేర్కొన్నాడు. క్రికెట్ జెంటిల్మన్ గేమ్ అని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఈసారి ఆసియాకప్ నిర్వహణ వివాదాలకు గురైన సంగతి తెలిసిందే. పాక్ హెూం మంత్రి, పీసీబీ ఛీఫ్, ఏసీసీ అధ్యక్షుడు అయిన మోహ్సిన్ నఖ్వీ నుంచి కప్పును స్వీకరించబోమని, టీమిండియా తేల్చి చెప్పడంతో నఖ్వీ ఆ కప్పును తన వెంట తీసుకెళ్లడం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యిం. తాజాగా జరిగిన ఘటనలు క్రికెట్ ప్రేమికులను నివ్వెరపరుస్తున్నాయని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## పాక్‌కు నో అబ్జక్షన్ సర్టిఫికెట్లు రద్దు

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్‌తో తలపడిన పాకిస్థాన్ క్రికెట్ జట్టు మరోసారి ఘోర పరాజయాన్ని చవిచూసిం. తొలిసారి ఇరు జట్లు ఫైనల్‌లో తలపడగా, ఆ మ్యాచ్‌లోనూ భారత్ ఆధిపత్యం చూపించిం. అంతేకాకుండా ఈ ఎడిషన్‌లో భారత్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ పాక్ జట్టు వరుసగా ఓటమిపాలైం. స్వదేశంలో జరిగిన ఈ పరాజయాలు పాక్ అభిమానులను తీవ్ర ఆగ్రహానికి గురిచేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుం. ఇకపై తమ ఆటగాళ్లను విదేశీ క్రికెట్ లీగ్‌ల్లో ఆడనివ్వబోమని బోర్డు ప్రకటించిం. సాధారణంగా ఆటగాళ్లు ఏదైనా లీగ్‌లో పాల్గొనాలంటే తమ బోర్డు నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ( తీసుకోవాలి. కానీ పీసీబీ ఈ అనుమతులను ఇక జారీ చేయబోమని స్పష్టం చేసిం. బోర్డు సీనియర్ అధికారి సుమైర్ అహ్మద్ దీనిపై కీలక ప్రకటన చేశారు. పీసీబీ తీసుకున్న ఈ నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్‌కే నష్టాన్ని కగిస్తుందని నిపుణుల అభిప్రాయం. ఇప్పటికే పాక్ క్రికెట్ పతనావస్థలో ఉందని వారు చెబుతున్నారు. దేశంలో మౌక వసతులు పరిమితంగానే ఉండటంతో, ఆటగాళ్లు విదేశీ లీగ్‌ల ద్వారా అనుభవం, ఆర్థిక లాభాలు పొందుతున్నారు. అక్కడ ఆడటం వలన కొత్త కోచ్‌ల నుంచి శిక్షణ, వేర్వేరు పిచ్‌లపై ప్రాక్టీస్ చేసే అవకాశాలు వస్తాయి. అంతర్జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధించడానికి ఇవి చాలా ఉపయోగపడతాయి.

## నేపాల్ బౌలర్ల ధాటికి కుప్పకూలిన వెస్టిండీస్




**కేవలం 83 పరుగులకే ఆలౌట్..**

నేపాల్ నిర్ణీత ఓవర్లలో 173 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఆరంభంలో అకీల్ హొసేన్, కైల్ మేయర్స్ దెబ్బకు తడబడినప్పటికీ, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా చెరో హాఫ్ సెంచరీ సాధించి జట్టును ఆదుకున్నారు. అనంతరం 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్, నేపాల్ బౌలర్ల ధాటికి చేతులెత్తేసింది. కేవలం 83 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. నేపాల్ బౌలర్ మహమ్మద్ ఆదిల్ ఆలం నాలుగు వికెట్లతో విండీస్ పతనాన్ని శాసించాడు. ఇది టీ20 క్రికెట్‌లో ఒక అసోసియేట్ జట్టు చేతిలో పూర్తిస్థాయి సభ్యత్వ జట్టు నమోదు చేసిన అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. గతంలో 2014లో నెదర్లాండ్స్‌పై ఇంగ్లండ్ 88 పరుగులకు ఆలౌట్ అయిన రికార్డును ఇది బద్దలు కొట్టింది. మ్యాచ్ అనంతరం నేపాల్ ఆటగాడు ఆసిఫ్ షేక్ మాట్లాడుతూ, "ఈ పిచ్‌పై 160 పరుగులు మంచి స్కోరని భావించాం. నెమ్మదిగా ఆడి భాగస్వామ్యం నిర్మించాలనుకున్నాం, అదే చేశాం. మా దేశంలో క్రికెట్ ఒక పండుగలాంటిది. మాకు మద్దతు ఇచ్చే అభిమానులకు కృతజ్ఞతలు. సిరీస్‌ను 3-0తో గెలవాలని అనుకుంటున్నాం" అని తెలిపాడు. విండీస్ కెప్టెన్ అకీల్ హొసేన్ మాట్లాడుతూ, నేపాల్ విజయాన్ని ప్రశంసించాడు. నేపాల్‌పై సులువుగా గెలుస్తామని అందరూ అనుకున్నారని, కానీ వారు బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించారన్నారు. ఈ గెలుపునకు వారు పూర్తిగా అర్హులని వ్యాఖ్యానించారు. ఈ చారిత్రక విజయం టీ20 క్రికెట్‌లో వర్ధమాన జట్లు కూడా సత్తా చాటగలవని మరోసారి నిరూపించింది.

# భారత్‌కు క్షమాపణలు చెప్పిన పీసీబీ చీఫ్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ భారత్?కు క్షమాపణలు చెప్పారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ ఇకపై కొత్తగా మొదలుపెట్టాలని అన్నారు. నఖ్వీ ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ తర్వాత ట్రోఫీని తనతో తీసుకెళ్లారు. ఈ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించిం. నఖ్వీ ఇంతకాలం మొండిగా ఉన్నారు, కానీ ఇప్పుడు దిగివచ్చారు. ట్రోఫీని తిరిగి ఇవ్వడంపై కూడా స్పందించారు.నఖ్వీ మాట్లాడుతూ.. ఏసీసీ సమావేశంలో, "ఏం జరిగిందో జరగకూడదు, కానీ ఇప్పుడు మనం కొత్తగా ప్రారంభించాలి. సూర్యకుమార్ యాదవ్ స్వయంగా వచ్చి ట్రోఫీని తీసుకెళ్లవచ్చు." దుబాయ్‌లో మంగళవారం (సెప్టెంబర్ 30)న ఏసీసీ సమావేశం జరిగిం. ఇందులో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అంశాన్ని లేవనెత్తిం. ఆ తర్వాత నఖ్వీ క్షమాపణలు చెప్పారు. ఫైనల్‌లో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడానికి భారత



కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. నఖ్వీ చాలాసేపు ఎదురుచూశారు, కానీ టీమ్ ఇండియా ఆటగాళ్లు అంగీకరించలేదు. ఆ తర్వాత నఖ్వీ ట్రోఫీ, మెడల్ రెండింటినీ తీసుకుని వెళ్లిపోయారు.పాకిస్థాన్ నుంచి కూడా నఖ్వీకి కష్టాలు పెరుగుతున్నాయి. మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది నఖ్వీని వ్యతిరేకిస్తూ.. ఆయన ఒక పదవికి రాజీనామా చేయాలని అన్నారు. నఖ్వీ పీసీబీ చీఫ్‌గా ఉండటంతోపాటు పాకిస్తాన్ హెూంమంత్రిగా కూడా ఉన్నారు. అఫ్రిది టెలికాం ఆసియా స్పోర్ట్‌తో మాట్లాడుతూ.. నక్వీ ఒక పదవికి రాజీనామా చేయాలి. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉం.మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ మాట్లాడుతూ.. క్షమాపణలు చెబుతున్నారా లేదా అనే వేరే విషయం. ట్రోఫీ అతని వ్యక్తిగత ఆస్తి కాదు, అతను ఎలా తీసుకెళ్లారు. ఔట్ అయితే బ్యాట్, బాల్ తీసుకుని వెళ్లినట్లుగా ఉంది ఇది.

## టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ హైయ్యెస్ట్ రేటింగ్స్

టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్?లో అభిషేక్? వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్?లో ప్రస్తుతం టాప్ ర్యాంక్?లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్?లో ఈ ఫార్మాట్?లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్? కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్? రికార్డ్? కొట్టాడు.కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్?లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లి 909 రేటింగ్స్? సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్? విషయానికొస్తే ఆసియా కప్?లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్?కు చేరుకున్నాడు.బౌలింగ్ విషయానికొస్తే, టీమ్‌ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్? ప్లేస్?లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్?లో 17 వికెట్లతో టాప్?లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్?తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్?లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్?తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్?లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్‌ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్?ల్లో 200.00 స్ట్రైక్ రేట్?తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్?లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్?గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్?తో 6 ఇన్నింగ్స్?ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్?లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్?తో భారత్?ను విజేతగా నిలిపాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609